

సేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

12 సెప్టెంబర్ 2025 పేజీలు : 08 శుక్రవారం







వైఎస్ఆర్‌సీపీది

## పైశాచిక ఆనందం

### టీడీపీ దళిత మహిళలు ఆగ్రహం




కూటమి ప్రభుత్వం చేస్తున్న రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేక దుష్ప్రచారాలు చేస్తున్న వైసీపీ శ్రేణులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నెల్లూరు సిటీ టిడిపి దళిత మహిళా నేతలు మండిపడ్డారు.

వివరాలు 02లో

పోలేరమ్మ జాతర.. మన సాంస్కృతిక

## వారసత్వానికి ప్రతీక



- జాతరలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు
- పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

శక్తి స్వరూపిణి పోలేరమ్మ అమ్మవారి కృపతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిశ్రమలు, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు.

వివరాలు 02లో

'సూపర్ సిక్స్.. సూపర్ హిట్'తో

## వైసీపీ నేతల ఏడుపులు, పెడబొబ్బలు



- సాగరమాల రోడ్ల కోసం రూ.2.56 కోట్లు పన్ను చెల్లించి ఏఎంఆర్, వీడీబీ కంపెనీలు గ్రావెల్ తోలుకుంటే మేం దోచుకున్నామంటారా..
- మా రాజకీయ జీవితంలో ఎప్పుడూ వెదవ పనులు చేయలేదు.. చేయబోం
- అవినీతి, అక్రమాలు, దోపిడీ, అరాచకాలతో పాటు అజ్ఞాతవాసంతో ఎన్నో రికార్డులు సృష్టించిన మా కాకాణికి డాక్టర్ 204 పేరుతో మరో డాక్టరేట్ ఇవ్వాల్సిందే !
- టీడీపీ కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

వివరాలు 2లో

# వైఎస్ఆర్‌సీపీది పైశాచిక ఆనందం

### టీడీపీ దళిత మహిళలు ఆగ్రహం



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేస్తున్న రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేక దుష్ప్రచారాలు చేస్తున్న వైసీపీ శ్రేణులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నెల్లూరు సిటీ టిడిపి దళిత మహిళా నేతలు మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ కార్యకర్త బొజ్జ ఐశ్వర్యపై చర్యలు తీసుకోవాలంటూ నెల్లూరు నగరంలోని నవాబుపేట పోలీస్ స్టేషన్లో సీఐకు టిడిపి దళిత మహిళలు ఫిర్యాదు చేశారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా చర్యలు తీసుకోవాలని వారు సిఐకు విన్నవించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ దళిత మహిళలు మాట్లాడుతూ.. వైసీపీ కార్యకర్త బొజ్జ ఐశ్వర్య సోషల్ మీడియా వేదికగా కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదంటూ మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడినట్టు ఫేక్ వీడియోను క్రియేట్ చేయడం దారుణమన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్న వైసీపీ శ్రేణులకు ప్రజలే సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని నెల్లూరు నగర టిడిపి దళిత మహిళలు హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ దళిత మహిళా నాయకులు, కార్యకర్తలు నెలటూరి సుబ్బలక్ష్మి, కూలి కళావతి, మంగమ్మ, ఉమ, మహేశ్వరి, కృష్ణవేణి, సుగంధి, కామాక్షి పాల్గొన్నారు.

# పోలేరమ్మ జాతర.. మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శక్తి స్వరూపిణి పోలేరమ్మ అమ్మవారి కృపతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిశ్రమలు, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో వైభవంగా నిర్వహిస్తున్న పోలేరమ్మ జాతరకు హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు వేమిరెడ్డి దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. జాతర సందర్భంగా పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో నిర్వహించే జాతరలు సంస్కృతి, సాంప్రదాయాలు, సామాజిక ఐక్యత, భక్తి, ప్రవృత్తికి ప్రతీకలన్నారు. చారిత్రాత్మక వెంకటగిరి పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు 40 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి కార్యవర్గంతో పాటు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, నెల్లూరు డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్'తో వైసీపీ నేతల ఏడుపులు, పెడబొబ్బలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్'తో వైసీపీ నేతల ఏడుపులు, పెడబొబ్బలు పెడుతున్నారంటూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. గురువారం నెల్లూరులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాటలతోనే దున్నేస్తున్నాడని, నిత్యం నన్ను, టీడీపీని, మా నాయకుల్ని తిట్టందే ఆయనకు తిన్నది అరగడం లేదన్నారు. ఫ్యాన్ వేస్తే నేను ఎగిరిపోతానంట.. నాకు ఆయన మాదిరిగా ఊళ్లోళ్లవి అడ్డంగా తినే అలవాటు లేకపోయా అన్నారు. ఆయనంటే అడ్డంగా దొరికిందంతా తినడం.. ఒంటికి పట్టిన కొవ్వును కరిగించుకోవడానికి బేరియాట్రిక్ సర్జరీలు చేయించుకోవడం.. తిరిగి ఊళ్లోళ్ల సొత్తు మీద పడటం చేస్తుంటారన్నారు. మొన్నటిదాకా 2014లో గోవా నుంచి కల్తీ మద్యం తెప్పించిన కేసులో సహ నిందితుడు రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి కోసం చెలరేగిపోయాడన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చూసి చూసి చెక్కతో కొట్టి పంపించేశాడని, అక్కడి నుంచి తలదించుకుని వెనక్కివచ్చేలా తరిమేశాడన్నారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడు పేరు ఎత్తే అర్హత గోవర్ధన్ రెడ్డికి ఎక్కడిదన్నారు. మా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలతో ముందుకు సాగుతుంటే వైసీపీ ప్రభుత్వం అరాచకాలు, అవినీతికే పరిమితమైందన్నారు. మద్య నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి నాశిరకమైన మందుతో వ్యాపారం చేసి 30 వేల మంది ఆడపడుచుల తాళిబొట్లు తెంచిన చరిత్ర వైసీపీదన్నారు. ఓట్ల కోసం మద్యపాన నిషేధం అని మాటిచ్చి చివరకు రూ.3500 కోట్లు అడ్డంగా దోచేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛన్ ఇచ్చే రాష్ట్రం దేశంలో ఎక్కడుందో చెప్పండన్నారు. అనంతపురంలో 10వ తేదీన నిర్వహించిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ కార్యక్రమం సూపర్ సక్సెస్ కావడంతో ఓర్వలేక అక్కడ జగన్ రెడ్డి.. ఇక్కడ కాకాణి మాపైన పడి ఏడుస్తున్నారన్నారు. వెంకటాచలం మండలంలో మేం కోట్ల రూపాయల విలువైన గ్రావెల్ కొట్టేస్తున్నామని పదే పదే నోరు చించేసుకుంటున్నాడని, ముత్తుకూరు తీరప్రాంతంలో సాగర మాల ప్రాజెక్టులో భాగంగా రహదారుల నిర్మాణం జరుగుతోందని, ఆ ప్రాజెక్టును ఏఎంఆర్, రిత్విక్స్ ప్రాజెక్ట్స్ కంపెనీలు చేస్తున్నాయన్నారు. ఆయా కంపెనీలు తాము చేస్తున్న పనులకు గ్రావెల్ తోలుకుని మైనింగ్ సీనరేజ్‌తో పాటు జీఎస్టీ చెల్లిస్తున్నాయన్నారు. ఏఎంఆర్, రిత్విక్ ప్రాజెక్ట్స్ కంపెనీలు 415319 క్యూబిక్ మీటర్లు, 146770 యూనిట్లు, 20967 ట్రిప్పుల మట్టిని తోలుకుని రూ.1.86 కోట్ల సీనరేజీ చెల్లించారన్నారు. మొన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉదయగిరి నుంచి పోటీ చేస్తున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి కుమారుడు అభిషేక్‌రెడ్డికి చెందిన కంపెనీ వీడీబీ పోర్టు రోడ్డు పని చేస్తోందన్నారు. వీడీబీ కంపెనీ 1,53,695 క్యూబిక్ మీటర్లు, 54309 యూనిట్లు, 7758 ట్రిప్పుల గ్రావెల్ తోలుకుని రూ.63.45 లక్షల సీనరేజీ చెల్లించిందన్నారు. రెండు కంపెనీలు కలిపి రూ.2.56 కోట్లు చెల్లించాయన్నారు. మేకపాటి అభిషేక్ రెడ్డికి ఫోన్ చేసి జాతీయ రహదారి పనులు అవసరం లేదని, గ్రావెల్ తీసుకెళ్లొద్దని కాకాణి చెప్పగలడా అని ప్రశ్నించారు. సాగరమాల రోడ్లు మాకు అవసరం లేదని అయినా కాకాణి చెప్పాలి.. లేదంటే గ్రావెల్‌ను తోడేరు నుంచి తోలించాలన్నారు. నిద్ర లేచినప్పటి నుంచి గ్రావెల్‌లో సోమిరెడ్డి దోచేశాడని, సోమిరెడ్డి కొడుకు దోచేశాడని తప్ప రెండో మాట రాదా.. అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు చెరువులో గ్రావెల్ మొత్తం లేపేశాడని, రైతుల పేరు రూ.1 మాత్రమే సెస్ చెల్లించి మా అల్లీపురం చుట్టుపక్కల వేసిన లేఅవుట్లన్నింటికి గ్రావెల్ తోలి కోట్ల రూపాయలు దోచుకున్నాడని విమర్శించారు. ఎస్ఈజెడ్ భూముల్లో సిలికా మైనింగ్ అంటూ నోటికొచ్చినట్టు మాట్లాడాడని, అధికారులను బొక్కలో వేయిస్తానంటూ బెదిరిస్తున్నాడన్నారు. ఆ ఎస్.ఈ.జెడ్ మా సీవీ రావుది.. జగన్ రెడ్డి 2019లో సీఎం కాగానే, ఆ ఎస్ఈజెడ్‌ను రద్దు చేశారని, సీవీ రావు న్యాయ పోరాటం చేసి మరో ఇండస్ట్రీ పేరుతో అనుమతులు తెచ్చుకున్నారన్నారు. కాకాణి చెబుతున్న సిలికా మైనింగ్‌కు 2023 అక్టోబర్ 10న 80 ఎకరాల్లో అనుమతి ఇచ్చారని, ఆ సమయంలో ఉన్నది వైసీపీ ప్రభుత్వమే అని, ఆ కంపెనీకి ఎందుకు మైనింగ్ లీజు మంజూరు చేశారో ఆయనే చెప్పాలన్నారు. ఇదే మైన్‌కు సంబంధించి 2018లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్సు ఇచ్చారని, వైసీపీ ప్రభుత్వం వస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని రంకెలేస్తున్నాడని, ఎవరిపై చర్యలు తీసుకుంటాడని, వాళ్ల ప్రభుత్వంలో అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటారా.. అన్నారు. మరుపూరులోని ఒక భూమిలో టేకు చెట్లు నరికేశామని మాట్లాడారని, తమ భూమిలోని టేకు చెట్లు నరికేశారని రాజేశ్వరమ్మ ఫోన్ చేసి చెప్పారన్నారు. నెల్లూరుకు చెందిన నందా ఫ్యాన్సీ యజమానులు వచ్చి ఆ భూములు తమవని, తమ పొలంలో చెట్లు తాము కొట్టుకున్నామని చెప్పారని, అదే క్రమంలో గుంటూరుకు చెందిన మరొకరు వచ్చి ఆ భూములు తమవని చెప్పుకొచ్చారన్నారు. ఇవన్నీ విన్నాక తహసీల్దారుకు ఫోన్ చేసి ముగ్గురిలో ఎవరిది న్యాయమైతే.. వారికి న్యాయం చేసి మిగిలిన వారిపై చర్యలు తీసుకోమని సూచించామన్నారు. నేను కాకాణి గోవర్ధన్ రెడ్డి మాదిరిగా మరుపూరులో 57 ఎకరాల ప్రభుత్వ భూములను ఇన్ కంట్యాక్స్ కట్టే వారి పేర్లపై రాయించలేదని, వీరవసంతరావు లాంటి తహసీల్దార్లు సస్పెండ్ అయ్యేలా అక్రమాలను ప్రోత్సహించలేదన్నారు. మా రాజకీయ జీవితంలో అలాంటి వెధవ పనులను ఎప్పుడూ చేయలేదు..చేయబోమన్నారు. నిద్ర లేచినప్పటి నుంచి పచ్చి భూతులు, పచ్చి అబద్ధాలు మాట్లాడటం మా నైజం కాదని కాకాణి గుర్తుంచుకోవాలన్నారు. 2014లో కాకాణి, రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి గోవా నుంచి తెచ్చి పంచిన కల్తీ మద్యం తాగి అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, అదే కేసులో రిమాండ్ అనుభవిస్తూ ఇంటర్నేషనల్ స్మగ్లర్ అప్పూ చనిపోయాడన్నారు. ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు వేలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురవడానికి కారణమైన ఆ కేసు ఆషామాషీది కాదన్నారు. ప్రజా ప్రతినిధులపై నమోదైన కేసుల్లో ఏడాదిలోపు విచారణ పూర్తి చేయాలని సుప్రీంకోర్టు చెబుతోందని, 11 ఏళ్లు గడుస్తున్నా కల్తీ మద్యం కేసు ఎందుకు హియరింగ్‌కు రావడం లేదో పీపీలు, కోర్టులు సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి నేరస్తులకు మొదటి తప్పు చేసినప్పుడే శిక్ష పడివుంటే 2019–24 మధ్య వందలాది మంది ఆస్తులు అన్యాక్రాంతమయ్యేవి కావని, అమాయకులు అక్రమ కేసులతో జైలుపాలయ్యేవారు కాదన్నారు. వేల కోట్ల ప్రజాధనం దోపిడీకి గురైవుండేది కాదని పేర్కొన్నారు. 2016లో మా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయంటూ నకిలీ పత్రాలు సృష్టించి రెండు నెలలు కనిపించకుండా పోయాడన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి నేరాలకు పాల్పడ్డాడని చెప్పేందుకు ప్రతి కేసులో పక్కా ఆధారాలున్నాయని, ఏ కేసులోనూ శిక్ష నుంచి తప్పించుకోలేడన్నారు. జగన్ రెడ్డికి మేనత్త వరుసయ్యే ఆమె విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీగా మా కాకాణికి పి.హెచ్.డీ ఇచ్చారన్నారు. ప్రజల సొత్తు ఎలా దోపిడీ చేయాలో, గ్రావెల్‌ను ఎలా ఖాళీ చేయాలో, ఊళ్లోళ్ల ఆస్తులు ఎలా కొట్టేయాలో పరిశోధనలు చేసినందుకు ఆయనకు పీ.హెచ్.డీ ప్రదానం చేసినట్టున్నారన్నారు. ఇప్పుడు ఆయనకు మరో పీహెచ్డీ ప్రదానం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నకిలీ డాక్యుమెంట్ల కేసులో 60 రోజులు కనిపించకుండాపోయాడని, మొన్న రుస్తుం మైనింగ్ కేసులో మొదట చింతామణిలో 57 రోజులు అరణ్యవాసం గడిపాడని, అరెస్ట్ అయ్యాక జైలులో 87 అజ్ఞాత వాసం పూర్తిచేసుకున్నాడన్నారు. మొత్తంగా 117 రోజుల అరణ్యవాసం, 87 రోజుల అజ్ఞాత వాసంతో 204 రోజులు కనిపించకుండాపోయి రికార్డు సృష్టించాడన్నారు. ఇన్ని ఘనతలు సాధించినందుకు డాక్టర్ 204 పేరుతో కాకాణికి మరో పిహెచ్‌డీ ప్రదానం చేయాల్సిందేనన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా వెలగబెట్టిన వ్యక్తిగా 204 రోజులు కనిపించకుండాపోయినందుకు జిల్లా అధ్యక్షుడిగా నియమించుకున్నారని, వైసీపీకి ఇంత కంటే పెద్ద మనిషి దొరకలేదన్నారు. మాటకొస్తే మేమొస్తే.. మేమొస్తే అంటూ అందరినీ బెదరిస్తున్నాడని, మొన్నటిదాకా అధికార దర్పంతో అరాచకాలు చేయబెట్టే గత ఎన్నికల్లో ప్రజలు కాకాణిని తరిమి తరిమి కొట్టారనే విషయం గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి హితవు పలికారు.



నెల్లూరు టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

# జీవం కోల్పోతున్న చేతివృత్తులు

## ఆదరణ కరువైన వృత్తులు



**మనిషి దైనందిన జీవితంలో అభివృద్ధిపై వైపు పరుగులు పెడుతూ.. మనిషికి సగటున అవసరమయ్యే ప్రతి వస్తువు మోడల్‌గా మారుతున్న ఈ కాలంలో, ఇంకా చేతి వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. చేతిలో సత్తువ లేకపోయినా.. శరీరం సహకరించకపోయినా.. గుండె నిబ్బరంతో.. ఆకలి పోరాటం చేస్తున్న వెంకటేశ్వర్లపై 'మేజర్ న్యూస్' ప్రత్యేక కథనం.**

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రెక్కాడితే కాని డొక్కాడని బడుగు జీవులు తమ కుటుంబ పోషణార్థం అనేక రకాలుగా కష్టాలు పడవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కోటి విద్యలు కూటి కొరకే అన్నట్లుగా జానెడు పొట్ట నింపుకోవడం కోసం బారెడు కష్టాలను అనుభవించక తప్పడం లేదు. ప్రస్తుతం సమాజంలో ఏ పూటకు ఆ పూటకు నోచుకోని ప్రజలు ఏదో ఒక రకంగా కష్టపడి పని చేసేందుకు ముందుకు వస్తుంటారు. కొండలను పిండి చేసే కండబలం ఉన్న ఆ రోజుల నుండి, ఒంట్లో శక్తిని కోల్పోయిన నేటి వరకు ఆయన చేతిలోని ఉలి దెబ్బకు బండరాయి ఒక రూపం దాల్చుకోవడం విశేషం. వింజమూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీ సమీపంలో ఎన్నో ఏళ్లగా నివాసం ఉంటున్న వెంకటేశ్వర్లు తన చేతి వృత్తిని మరవకుండా నేటి వరకు రోళ్లు తయారు చేయడం విశేషంగా నిలుస్తున్నాడు.




ప్రస్తుత సమాజంలో మిక్సీలు గ్రైండర్లు వంటి వాటివి వాడుకలోకి వచ్చిన తర్వాత రోళ్లను కొనుగోలు చేసే వినియోగదారులు లేక జీవనం కోల్పోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రోజుకు రెండు రోలును తయారు చేయగలమని, వాటి సైజును బట్టి అమ్మడం జరుగుతుందన్నారు. గిట్టుబాటు లేక అమ్మకం కూడా జరగడం లేదని, కుటుంబ పోషణ భారం అవుతుందన్నారు. గత 35 సంవత్సరాలుగా ఈ చేతివృత్తినే నమ్ముకొని కాలం వెళ్ళదిస్తున్నామని, వేరే వృత్తిలో కొనసాగలేక ఈ పనినే నమ్ముకున్నామన్నారు. ప్రభుత్వాలు చొరవ తీసుకొని చేతివృత్తులకు రుణాలు మంజూరు చేసి, మా కుటుంబాలను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

# ప్రమాద బాధిత చిన్నారులను పరామర్శించిన టిడిపి యాదవ సంఘ నాయకులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలం అప్పసముద్రం గ్రామంలో గత నెల 29వ తేదీన జరిగిన వినాయక చవితి నిమజ్జన కార్యక్రమంలో ప్రమాదవశాత్తు బాణా సంచాలు పేలి జరిగిన ప్రమాదంలో తొమ్మిది మంది చిన్నారులకు ఒళ్ళు కాలి తీవ్ర గాయాలైన సంఘటన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి తెలిసిన వెంటనే వారు చేసిన కృషి, అండగా నిలిచిన తీరు మరువలేనిదని టిడిపి యాదవ్ సంఘం నాయకులు, పేర్కొన్నారు. గురువారం ఉదయగిరి మండలంలోని అప్ప సముద్రం గ్రామానికి యాదవ సంఘం నాయకులు చేరుకొని చిన్నారుల నివాసాలకు వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మండల కన్వీనర్ చింతన బోయిన బయ్యన్న మాట్లాడుతూ.. మనసున్న మారాజు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని తెలిపారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే వింజమూరు మరియు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం కూడా అందజేసి, మెరుగైన వైద్యం అందించాలని, డాక్టర్లకు సూచనలు చేశారన్నారు. 9 మంది చిన్నారుల్లో 6 మంది బాలికలు ఉండగా వారి భవిష్యత్తు దృష్ట్యా ప్లాస్టిక్ సర్జరీకి



కూడా, విజయవాడలోని రవి డాక్టర్ తో మాట్లాడి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా జరిగిన ప్రమాద విషయాన్ని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఒక్కొక్క చిన్నారికి 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం శుభపరిణామన్నారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రమాదానికి కారణమైన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టులు కూడా చేయించారన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు బెల్ట్ షాపులు కూడా తొలగించారన్నారు. ఇటువంటి ఎమ్మెల్యే దొరకడం మన అదృష్టమని కొనియాడారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు, అందరి యోగక్షేమాలు ఆయన బాధ్యతగా తీసుకుంటున్నారని ఇటువంటి నాయకుడు ఉండడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో యాదవ్ సంఘం నాయకులు వెంగళరావు, సిహెచ్ బయన్న, చీకుర్తి రవీంద్రబాబు, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, తాతయ్య, యానాదయ్య, బొజ్జ నరసింహులు, పెద్ద వెంకటయ్య, సుబ్బారాయుడు, మహేష్, బొజ్జ శ్రీను, హరి, నల్లిపొగు నరసింహులు, చల్లగొలుసు రమణయ్య పాల్గొన్నారు.

# స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ బజార్ పనులను పర్యవేక్షించిన కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక జాకీర్‌హుస్సేన్ నగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ బజార్ పనులను గురువారం పర్యవేక్షించారు. నిర్దేశించిన సమయంలోగా అన్ని పనులను పూర్తి చేసి, స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్లాస్ అండ్ గ్లాసింగ్ స్కిల్ సెంటర్ ఏర్పాటు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** అఖిల భారత గ్లాస్ మాన్యుఫాక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముంబైలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో 'గ్లాస్ అండ్ గ్లాసింగ్ స్కిల్ సెంటర్' స్థాపనకు సంబంధించిన చర్చలు విజయవంతమయ్యాయి. ఫెడరేషన్ సభ్యులు విశ్వవిద్యాలయంతో ఎంఓయూ చేసుకోవడానికి అంగీకరించారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థులకు గ్లాస్ పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలు అందించబడతాయని తెలిపారు. గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా గ్లాస్ పరిశ్రమలో విస్తృత ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అధికారులు వివరించారు. భవిష్యత్తులో ఈ కేంద్రం విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా, గ్లాస్ పరిశ్రమలో నైపుణ్యవంతులైన మానవ వనరుల తయారీలో కీలకపాత్ర పోషించనుందని ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన బిజెపి నేత మిడతల



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తన భార్య మిడతల మహాలక్ష్మికి ఇరుకలాల పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్గా నియమితులైంది. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని బిజెపి నేత మిడతల రమేష్ కలిసి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా స్థానికంగా క్రియాశీలింగా వ్యవహరిస్తున్న మిడతల లక్ష్మికి సహకారాన్ని అందించిన జిల్లాలోని పార్టీ అధ్యక్షులు వంశీరెడ్డితో పాటు కేంద్ర, రాష్ట్ర జిల్లా నాయకులందరికీ మిడతల మహాలక్ష్మి.. రాష్ట్ర కేంద్ర జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## లక్ష్మీ సన్మానించిన బూధవరపు చిమట



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మూలపేటలో గల ఇరుకళల పరమేశ్వరి అమ్మవారు దేవస్థానం కమిటీ మెంబర్‌గా ఎన్నికకాబడిన మిడతల లక్ష్మీని శాలువాతో చేనేత నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మిఠాయిలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చిమట శేషగిరి, బుధవరపు బాలాజీ, మిడతలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నిర్మూలనకు ప్రత్యేక ప్రణాళిక




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం కాలుష్యాన్ని నిర్మూలన చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ప్రాజెక్టు ఇంజనీరు జగన్నాథం అన్నారు. గురువారం ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల ప్రజలు చీఫ్ ఇంజనీర్‌ను కలిశారు. ముత్తుకూరు, తోటపల్లి గూడూరు మండలాల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున్ యాదవ్, సన్నారెడ్డి సురేష్‌రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో గ్రామాల సమస్యలపై సమీక్ష సమావేశం కార్యక్రమాన్ని ప్రాజెక్టు అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యను పరిష్కారం చేస్తామని ప్రాజెక్ట్ అధికారులు హామీనిచ్చారు.

# అధిక యూరియా వినియోగంపై రైతులకు అవగాహన



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలంలో వ్యవసాయ శాఖ వారు వెలుగు ఆఫీసు నందు గ్రామ రైతులకు అధిక యూరియా వినియోగం, అనర్థాలు పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు సహాయ వ్యవసాయ సంచాలకులు కావలి వారు మాట్లాడుతూ.. పీఎండీఎస్ సుమారు 20 రకాల విత్తనాలు కలిసి ఉండడం వలన అవి పచ్చి రొట్టె ఎరువుగా వాడినప్పుడు భూమి పొరలలోని వివిధ లోతుల నుంచి పోషకాలను గ్రహించి తర్వాత పంటకు అందిస్తాయని తెలిపారు. వివిధ రకాల మొక్కల వలన నేలలో సేంద్రీయ పదార్థం పెరిగి సూక్ష్మజీవుల పెరుగుదలకు అనుకూలంగా ఉండటం వలన తర్వాత పంటలో ఎరువుల వినియోగం తగ్గించుకోవచ్చని తద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. సమతుల వ్యవసాయమే భవిష్యత్తుకు పునాది అని రాబోవు తరాలకు మంచి నేలను అందించాలంటే రసాయనిక పురుగుమందులు, ఎరువులు సమపాళ్లలో వాడినప్పుడే వీలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత అధిక యూరియా వినియోగంపై ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హరిచందన, ఎం ఎల్ టి, జగపతి, ఎంటి, వెంకట సాయి, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్, శ్రీజ, మాధవ సుధీర్ గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# జాతరలో ఆయుష్ డాక్టర్‌గా సేవలందించడం వరం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర ప్రతిసంవత్సరము జరగడము అమ్మవారి ఆశిస్సులు పొందడం ఆనవాయితీ 10,11తేదీలలో పోలేరమ్మతల్లి జాతర చాల ఘనంగా వెంకటగిరిలో నిర్వహించడం జరిగింది. ఈ జాతరలో వచ్చె భక్తులకు ఉచిత వైద్యసేవలు అందించడము అనెది ప్రతిసంవత్సరము జరిగే ఆనవాయితి ఆయుష్ డిపార్ట్ మెంట్ తరపున అయుష్ మేగా క్యాంప్ నిర్వహించారు ఆయుర్వేద, హెూమియో ,యూనాని వైద్యసేవలు పెద్ద ఏత్తున ప్రజలకు అందేలా ఏర్పాటులు చెసారు రొజుకి సగటున 1000మందికి ఆయుష్ సేవలు అందించారు నిపుణులైన వైద్యుల చేత ఈ క్యాంప్ భాగ విజయవంతమైనది ఈ క్యాంపును సీనియర్ వైద్యులు, డా గంగాధర్, డా శేఖర్ డా శ్రీనివాసరాజ్ గార్ల పర్యవేక్షణలో రేండు రోజుల పాటు నిరంతరాయంగా రాత్రీ ,పగలు వైద్యసేవలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపస్ంచలకులు ప్రస్తుత సిఏం ఓ పద్మజాతి కూడా పాల్గోని వైద్య సేవలను పర్యవెక్షించారు అందుకు వైద్యశిబిరములోని అందరికి ఉత్సాహం ఆనందం కలిగాయి ఏందరో వైద్యులు, వైద్యశిబ్బంది ఆయుష్ కమిషనర్ అనుమతితో ఆదేశాలను ఆచరిస్తు క్యాంపును విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో వందలమంది భక్తులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి దానికి తగ్గట్లుగా ఉచితంగా మందులను ఇచ్చినారు ఈ క్యాంపు లో రెండు రోజుల పాటు హెూమియో వైద్యసేవ చెసె బాగ్యము కలిగినందుకు డా కరుణాకర్ ఆనందాన్ని వ్యక్తంచేస్తు అది అమ్మవారు కల్పించిన అదృష్టమని తెలిపారు భక్తులకు అందిన సేవలో వారు వ్యక్తపరిచిన ఆనందము మరువలేనిదని వారి అభినందనులు మరింత ఉత్సాహాన్నిచ్చాయని తెలిపారు ఇలాంటి మెగా క్యాంపులు నిర్వహించడము ద్వార ఆయుష్ వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చెయ్యడమె కాదు ప్రభుత్వ వైద్యుల్లుగా ప్రభుత్వానికి మంచి పేరు అని ఇలాంటి కార్యక్రమాలు ఇలానె కోనసాగలని కోరుకుంటున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమములో సీనియర్ వైద్యులు డా హాలి మౌళి ,డా రాజనరసిమ్హమ్ ,డా వినోద్ ,డా సుబ్రమన్యయమ్ డా చంద్రశేఖర్ డా రాజ్యలక్ష్మి డా క్రిష్ణయ్య హెూమియో డాక్టర్లు జవహార్ రెడ్డి ,డా సురేష్ ,డా శివజ్యోతి యునాని డాక్టర్ రవి బాబు మరియు వైద్యశిబ్బంది పాల్గోన్నారు ఈ క్యాంప్ అమ్మవారి ఆశిస్సులతో విజయవంతమైనది.

## పాడి రైతులు గోకులాల షెడ్లు నిర్మించుకోవాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ క్లస్టర్ పరిధిలోని 8మండలాల్లో ఆసక్తి కలిగిన పాడి రైతులు గోకులాల షెడ్ల ను నిర్మించుకోవాలని ఏపీడి మృదుల పేర్కొన్నారు. ఆమె గురువారం తన కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలానికి 50 వంతున 8 మండలాలకు 400 గోకులాల షెడ్లు మంజూరైనా యన్నారు.క్షేత్రస్థాయిలో పశుసంవర్ధక శాఖ పరిశీలించి అర్హులైన రైతుల జాబితాను అందిస్తుందన్నారు. ఆ జాబితా ప్రకారం ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి పాదనలు తయారు చేసి, ఉన్నతాధికారులకు నివేదించి పరిపాలన ఆమోదం వచ్చిన వెంటనే నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిర్మాణాలకు సంబంధించి నిధులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉదయగిరి మండలానికి 62 గోకులాల షెడ్లు మంజూరు నిర్మాణాలు పూర్తి చేసి బిల్లులు లబ్ధిదారులకు చెల్లించడం జరిగిందన్నారు. గోకులం షెడ్లు మూడు రకాలుగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రుణాల నగదుచెల్లించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి మరొక సభ్యునికి రుణ సౌకర్యం పొందెందుకు అవకాశం కల్పించాలని ఏపీఎం శారా స్రవంతి పేర్కొన్నారు. ఆమె గురువారం స్థానిక శ్రీ శక్తి భవనంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీసీలు గ్రామాల్లో తిరిగి రుణాల రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. సభ్యులు నెలసరి సమావేశాలు సక్రమంగా నిర్వహించి చర్చించిన అంశాలను నమోదు చేయాలన్నారు. సంఘాలు పటిష్టంగా పనిచేయాలన్నారు. పొదుపు సంఘాల లోని ప్రతి మహిళ ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి గ్రూపుకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సభ్యులు పొదుపు నగదు, లోన్ నగదు ప్రతినెల గడువు లోపల చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, వివో ఏలు, సంఘ బంధాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ సిబ్బందికి టెన్నిస్, బాస్కెట్ బాల్ టోర్నమెంట్



**బోగోలు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్‌ల పరిధిలో గుంటూరు నందు 09.09.2025 నుండి 11.09.2025 టెన్నిస్, బాస్కెట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. టెన్నిస్ టోర్నమెంట్ కి నెల్లూరు సర్కిల్ తరుపున పి.జడరాయ ఏఈ, బోగోలు, ఎన్ శ్రీనివాసులు రెడ్డి, లైన్మెన్, కొండాపురం పాల్గొని టీమ్ ఈవెంట్ నందు నెల్లూరు సర్కిల్‌కు ద్వితీయ బహుమతి సాధించడమైనది. అలాగే ఓపెన్ సింగిల్ కేటగిరీ లో పి.సీ. జడరాయ, నెల్లూరు, మహేష్, గుంటూరు జాయింట్ విన్నర్‌గా సిపిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి.పుల్లారెడ్డి చేతుల మీదుగా బహుమతి అందేశారు.

## కామ్రేడ్ సీతారామ ఏచ్చూరి మొదటి వర్ధంతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మాజీ సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారామ ఏచ్చూరి మొదటి వర్ధంతి సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 17వ డివిజన్ కార్యాలయంలో సీతారాం ఏచూరి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల మీద పోరాటం మొదలుపెట్టి జేఎన్ఈ యూనివర్సిటీలో ఎమర్జెన్సీ టైంలో నిర్బంధాలు ఎదుర్కొని ఎన్నో పోరాటాలు చేశారు. అలాగే రాజ్యసభ సభ్యుడుగా ప్రజల సమస్యల మీద తన వానిని రాజ్యసభలో మాట్లాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ నాయకులు కట్టా సతీష్, నజీర్, నగేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి పంచాయతీలో ఆడిట్ నిర్వహణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మేజర్ పంచాయతీలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామపంచాయతీలో జరిగిన జమ, ఖర్చుల నిర్వహణపై సోమవారం పంచాయతీ కార్యాలయంలో జిల్లా ఆడిట్ అధికారులు రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. అసిస్టెంట్ మనూజ, సీనియర్ ఆడిట్ అధికారి కోటేశ్వరరావు, జూనియర్ ఆడిట్ అధికారి సాయికుమార్ లుకార్యాలయం చేరుకొని ఈ కార్డులను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలో ఆర్థిక లాభాలు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కరిముల్లా పాల్గొన్నారు.

# కావలిలో రోజురోజుకీ పెరిగిపోతున్న కబ్జాలు

## పట్టించుకోని అధికారులు..

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం ఏమో.. కానీ కబ్జా పట్నం మాత్రం అవుతున్న మాట వాస్తవమే.. ఎందుకంటే కావలిలో ఎక్కడ స్థలం కనిపిస్తే కబ్జా చేసేయ్.. అనే రీతిలో ప్రజలు, ఆక్రమణదారులు ఉంటున్నారు. దీని అంతటికి కారణం ప్రభుత్వ ఉన్నత అధికారులు దానికి సంబంధించిన అధికారుల నిర్లక్ష్యమా లేక ఇంకేమైనా ఆంతర్యం ఏమిటి... అనేది ప్రజలకు ప్రశ్నార్థకంగా మారిపోయింది. కావలి పట్టణం వెంగయ్యగారి పాలెంరోడ్ లోఉన్న చెన్నకేశవ నగర్ ఆర్చి పక్కనే ఉన్న అడ్డు కాలవను ఆక్రమణ దారులు ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మిస్తున్నప్పటికీ అధికారులకు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. అధికారులు భవన నిర్మాణ యజమానుల మధ్య లావాదేవులు భారీగా ధన లావాదేవులు జరగడంతో అధికారులు కూడా చూసి చూసినట్టుగా పోవడం ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లి పోతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే మాత్రం కాపు కాస్తాను. అని చెబుతూ ప్రజల ప్రభుత్వ ఆస్తులను



రక్షించుటకు తను ప్రయత్నం చేస్తుంటే ఒక ప్రక్క ఆక్రమణదారులు ఆక్రమిస్తుంటే అధికారులు మరి ఏం చేస్తున్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని ప్రజా సంఘాలు ప్రతిపక్షాలు ఒక పక్కన జోరుగా తమ వాదనను వినిపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపించి ఆక్రములపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**కావలి, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రతి మండలంలో ఒక బయోరీసోర్స్ సెంటర్ (జీవ వనరుల తయారీ కేంద్రం)ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఏపీ కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ సంస్థ (ప్రకృతి వ్యవసాయ సంస్థ) పనిచేస్తున్నట్లు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజ్ కుమార్ తెలిపారు. గురువారం కావలి మండ లం కొత్తపల్లి గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ వనరుల తయారీ కేంద్రంలో ప్రకృతి వ్యవ సాయ పద్ధతులు, ప్రకృతి వనరుల తయారీపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం రాజ్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని రైతులకు మరింత చేరువ చేయడానికి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొత్తపల్లి లోని తయారీ కేంద్రంలో పల్నాడు, బాపట్ల, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయ రైతులకు జీవామృతాలు, కషాయా లు వంటి ప్రకృతి సిద్ధమైన వనరుల తయారీ గురించి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన పంటలు, అధిక ఆదాయాన్నిచ్చే ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై జిల్లాలో రైతులందరూ ఆసక్తి చూపేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 20 బయో రిసోర్సెస్ సెంటర్లు ఉన్నాయని, త్వరలోనే ప్రతి మండలానికి ఒక సెంటర్ను నెలకొల్పేలా రైతులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా అన్ని విధాల తోడ్పాటునందిస్తున్నట్లు చెప్పారు. ఈ సెంటర్ల ద్వారా ప్రకృతి వ్యవసాయానికి అవసరమయ్యే అన్ని రకాల జీవన ఎరువులు, కషాయాలను తక్కువ ధరకు అందించనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పశువుల ఎరువు, ఆకులు, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ లాంటి సహజ ఎరువులు మట్టి సారాన్ని పెంచుతాయని రైతులకు వివరించారు. బహుళ జాతి విత్తనాలు (పిఎండిఎస్) వినియోగం కూడా భవిష్యత్ తరాలకు మట్టిశక్తి కాపాడేందుకు తోడ్పడుతుందన్నారు. రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపించాలని, ప్రభుత్వ పరంగా రైతులను ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం మునిరత్నం, మాస్టర్ ట్రైనర్ మాధవరావు, రైతులు పాల్గొన్నారు.

## కావలి కళాశాలలో బీఫార్మసీ కోర్సు ప్రారంభం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలోని వీఎస్‌యూ కళాశాల, కావలిలో ఈ విద్యా సంవత్సరం నుంచి బీఫార్మసీ (బి.ఫార్మసీ) కోర్సు అందుబాటులోకి వచ్చింది. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ కోర్సు ప్రవేశ పెట్టి నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. కె.సునీత తెలిపారు. ఫార్మసీ రంగం లో కెరీర్ నిర్మించుకోవాలనుకునే వారికి ఈ కోర్సు మంచి అవకాశం అవు తుందని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. ప్రాంతీయ విద్యార్థులు ఇకపై ఇతర పట్టణాలకు వెళ్లకుండానే కావలిలోనే ఈ కోర్సు చదివే అవ కాశం లభించనుంది. ఏపిఈ ఏపి సెట్ -2025 కౌన్సిలింగ్‌లో పాల్గొనే విద్యార్థులు విఎస్‌యూ పిఎస్‌ఎఫ్ కళాశాల కోడ్ పిహెచ్‌ఎంను వెబ్ ఆప్షన్‌లో ఎంచుకుని ఈ కోర్సులో చేరవచ్చని అధికారులు తెలిపారు. నాలుగేళ్ల బీఫార్మసీ కోర్సుకు సంవత్సరానికి రూ.60వేల ఫీజు ఉండగా, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత కలిగిన విద్యార్థులు ఉచితంగా చదివే అవకాశం పొందనున్నారు.

## వహీదా మొదటి వర్ధంతి సందర్భంగా అన్నదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణ నివాసులు విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు, సంయుక్త సేవ సంస్థ సీనియర్ సభ్యులు జాఫర్ ఖాన్ సతీమణి వహీదా ప్రథమ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణ పరిసర ప్రాంతాలమైన సర్వాయిపాలెం గిరిజన కాలనీలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఐ జాఫర్ ఖాన్, వారి కుమారులు ఫిరోజ్, ఖాన్ కుమార్తె డాక్టర్ పి.సల్మా, అల్లుడు డాక్టర్ ఇస్మాయిల్ ఖాన్, తదితరులు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ.. సంయుక్త సేవ సంస్థ సీనియర్ సభ్యులు పి ఐ జాఫర్ ఖాన్ వారి సతీమణి మొదటి వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం చర్య ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సమస్త ద్వారా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపామని, జాఫర్ ఖాన్ గత 12 సంవత్సరాల నుండి సంయుక్త సేవ సంస్థ ద్వారా ఎన్నో సేవలు అందిస్తున్నారని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

# బలిజ చేయూత ఫౌండేషన్ నాయకునిపై దాడి అమానుషం



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ఒక సాధారణ గుమస్తా ఉద్యోగం చేస్తూ సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలన్న తపనతో బలిజ చేయూత ఫౌండేషన్ నెలకొల్పి వందలాదిమంది జీవితాలలో వెలుగులు నింపి వారి కళ్ళలో ఆనందం చూస్తున్న కత్తెర మల్లి అనే యువకుడు అదే సామాజిక వర్గానికి చెందిన దౌర్జన్యకర శక్తుల బారిన పడ్డాడు సమాజానికి మేలు చేయాలనే తపన ఇంతటి విపత్కర పరిస్థితులకు దారితీస్తుందని తాను ఎన్నడూ అనుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు వివరాల్లోకి వెళితే నెల్లూరు నగరానికి చెందిన కత్తెర మల్లి నెల్లూరు జిల్లా బలిజ కులస్తుల యువకుల సహకారంతో ఆ వర్గం లోని పేదవారికి తన కులస్తుల సహకారంతో వారికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తున్నారు నిరుపేదలు చనిపోతే మట్టి ఖర్చులకోసం 5వేలు రూపాయలు ఆసుపత్రిలో వైద్యం చేసుకుంటున్న వారికి మందుల ఖర్చులకోసం 5000 రూపాయలు భర్త చనిపోయి కుటుంబాన్ని ఎలా నెట్టుకు రావాలా అని ఆలోచించే వారికి ఎలాంటి ఆదరణకు నోచుకోక పూట ఎలా గడుస్తుందా అని ఆలోచించే మహిళల కోసం కుట్టు మిషన్లు గ్రైండర్లు, పేద విద్యార్థులకు ఫీజులు పుస్తకాలు ఇలా ఆ వర్గంలో ఉన్నవారికి ఏదో ఒక రకంగా మల్లి చేయూతనందిస్తున్నాడు దాదాపు 400 మంది తన కులస్తుల సహకారంతో వారు పంపించే నెల నెల 500 రూపాయల సొమ్మును ఒకచోట చేర్చి అవసరమైన వారికి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎవరి గురించి తెలుసుకున్నా వారికి సాయం అందించేవారు అయితే కొంతమంది వ్యక్తులకు ఇది నచ్చలేదు మల్లికి మాత్రమే పేరు రావడం నచ్చక ఆ వర్గం లోనే ఆధిపత్య పోరు నెలకొనింది మల్లి పైన సోషల్ మీడియాలో దుష్ప్రచారం కావడంతో మల్లి ఆశయానికి గండి పడింది ఇది చిలికి చిలికి గాలి వానగా మారి గత ఆదివారం తాను పనిచేసే షాపు నుంచి బయటకు వస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు మల్లి పై దౌర్జన్యానికి పాల్పడ్డారు అతని చేతిని విరగ్గొట్టారు అతని ఆశయానికి తూట్లు పొడిచారు కేవలం సేవా దృక్పథంతో తలపెట్టిన చేయూతను వారు అంగవైకల్యానికి గురి చేశారు ఈ పని చేసిన వ్యక్తులు సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్నవారే . వారేమీ అల్లాటప్ప పోకిరీలు కాదు డబ్బు కోసం గడ్డి తినే మనుషులు కాదు కానీ గౌరవమైన స్థానంలో ఉన్న వ్యక్తులు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడవచ్చా అని ప్రశ్నించుకుంటే ద్వేషం మనిషిని ఎంత దూరం అయినా తీసుకు వెళుతుందని అర్థమవుతుంది ఇక్కడ విరగకొట్టింది మల్లి చెయ్యి ని కాదు విరగ్గొట్టింది చేయూత చెయ్యినే. గత నాలుగేళ్లుగా ఎందరికో సహాయం చేసిన ఆ చేయూత ఫౌండేషన్ నేడు అంగ వైకల్యానికి గురైంది.

### చేయూతకే చెయ్యి విరిగింది

సమాజ శ్రేయస్సు కోసం ఫౌండేషన్ స్థాపించి ఎంతో గౌరవం పొంది ఇంతటి అవమానాన్ని ఎదుర్కొన్న మల్లిని పట్టణంలోని అనేకమంది అతని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు పలు రాజకీయ పార్టీల నాయకులు పరామర్శిస్తున్నారు జరిగిన దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు . ఈ ఘటనకు పాల్పడిన వారు ఇప్పటికైనా తప్పు తెలుసుకొని పశ్చాత్తాపం ప్రాయశ్చిత్తం కార్యక్రమాలు మొదలుపెడితే భవిష్యత్తులో ఆ వ్యక్తులకు కాస్తయినా గౌరవం దక్కుతుంది ఆయా వ్యక్తులకు ఈ సంఘటన నష్టం కలుగుతుందా లేదా అని పక్కన పెడితే సామాజిక శ్రేయస్సు చేసే ఉద్దేశంతో పలువురికి సాయం అందిస్తున్న వ్యక్తికి తగలరానిచోట గాయం తగిలితే ఆ కుటుంబ పరిస్థితి ఏంటి వారి భవిష్యత్తు ఏంటి సమాజంలో మేధావులుగా చెప్పబడే వారు దుశ్చర్యకు పాల్పడవచ్చా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సామాజిక వర్గం మీద ప్రేమతో ఒకవేళ మల్లి వారిని క్షమించినా ఆ వర్గానికి చెందిన పెద్దలు మాత్రం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.

# ప్రకృతివ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తి సాధ్యం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు ప్రకృతివ్యవసాయం చేసుకుంటే ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభిస్థాయని నెల్లూరు జిల్లా ప్రకృతివ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ రాజ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మండలం నాగులపాడులో ప్రకృతివ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. వ్యవసాయంలో ప్రకృతివ్యవసాయం పద్ధతులు రైతులకు కొత్త దిశ చూపుతున్నాయన్నారు. ప్రకృతిసిద్ధంగా లభించే వనరులను వినియోగించు కొని కూరగాయలు, పండ్లమొక్కలు, ఆకుకూరలు, వరి సాగుచేస్తే వాటిని ప్రకృతివ్యయసాయం విధానంలో పెంచితే వ్యయం తగ్గుతుందని, ఉత్పత్తి పెరుగుతుందని, అన్నింటికన్నా ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభిస్తాయని ఆయన వెల్లడించారు. మట్టి సారం నిలకడగా ఉంటుందన్నారు. భూమిలో మట్టిసారం నిలకడగా ఉంటుందన్నారు. రసాయనాలు అధికమోతాదులో వాడడం వలన ప్రకృతి కలుషితంతోపాటు భూసారం తగ్గి ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ప్రకృతివ్యవసాయ విధానాల గురించి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సహజంగా ఏర్పడే ఎరువులు, విత్తనాలు, కీటకనియంత్రణ పద్ధతులు రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అందిస్తుందన్నారు. పశువుల ఎరువు, ఆకులు, కంపోస్ట్, వర్మికంపోస్ట్ లాంటి సహజ ఎరువులు మట్టి సారాన్ని పెంచుతాయని ఆయన రైతులకు వివరించారు. గుడ్లగూబలు, పక్షులు, చీమలు లాంటి జీవులు కీటకాలను నియంత్రించడం ద్వారా సాయన మందుల అవసరాన్ని తగ్గిస్తాయన్నారు. బహుళజాతి విత్తనాలు వినియోగం కూడా భవిష్యత్ తరాలకు మట్టిశక్తి కాపాడేందుకు తోడ్పడుతుందని రాజ్‌కుమార్ వెల్లడించారు. రైతులందరూ ప్రకృతివ్యవసాయం వైపు ఆసక్తి చూపాలని, ప్రభుత్వపరంగా రైతులను ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా రైతులకు పిఎండిఎస్ విత్తనాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, విలేజ్‌అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.ప్రత్యుష, మాస్టర్‌ట్రైనర్ వెంకటలక్ష్మి, ప్రకృతివ్యవసాయమండల ఇన్‌చార్జ్‌లు పుట్టుబోయిన సుబ్బరాయుడు, ఎం.పద్మ, అర్చన, డిఎంఎంటి శ్రీనివాసులు, ఐసిఆర్‌పిలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేననేత నలిశెట్టి జన్మదినోత్సవ వేడుకలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్, బిఎస్‌ఎఫ్ కార్యవర్గసభ్యులు, పోరాటాల యోధుడు నలిశెట్టి శ్రీధర్ జన్మదినోత్సవ వేడుకలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. జనసేన, బలిజసేవాఫౌండేషన్ నాయకుల ఆధ్వర్యంలో శ్రీధర్ జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేయించి అందరికీ పంచిపెట్టారు. శ్రీధర్‌ను బిఎస్‌ఎఫ్ నాయకులు ఘనంగా శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బలిజసేవా ఫౌండేషన్ నాయకుడు, ప్రముఖ పల్మనాలజిస్ట్, అనేక సేవాకార్యక్రమాల రూపశిల్పి, నెల్లూరు డెల్టా హాస్పిటల్ మేనేజింగ్‌డైరెక్టర్ డాక్టర్ పోకల రవి, బలిజసేవాఫౌండేషన్ కార్యవర్గసభ్యులు, జనసేన నాయకుడు నారదాసు రవి, ఏపి కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావులు శ్రీధర్‌ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ పోకలరవి, నారదాసు రవి, కమతం సుబ్బారావులు మాట్లాడుతూ నలిశెట్టి శ్రీధర్ జనసేన పార్టీపట్ల విధేయత కలిగి ఒకే పార్టీలో కొనసాగుతూ అటు పార్టీ పటిష్టతకు, బలోపేతానికి, ప్రజాసమస్యలపరిష్కారానికి తదితర అనేకానేక ప్రాధాన్యతాంశాల్లో పోరాటాలను అలుపుసొలుపు లేకుండా వ్యయ ప్రయాసలతో నిర్వహించారని, అత్యంత ప్రాధాన్యత కలిగిన, రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలు, స్థానిక సమస్యలపై అనేకవిదాలుగా పోరాటాలు చేశారని. ఆయన ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్రలు, రిలే నిరాహారదీక్షలు, ఆమరణ నిరాహారదీక్షలు తదితర ఆందోళనలతోపాటు జిల్లా అధికారులు, పలువురు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు తదితర ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించి ఆయా సమస్యల ప్రాధాన్యతను వివరించారని కొనియాడారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో సోమశిల ఆప్రాన్‌పనులను నిర్లక్ష్యంచేయడం, సమగ్రసోమశిల సమకూరకపోవడం, చుక్కలభూములు, కాలయాపన జరుగుతున్న నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం పనులు వేగవంతం చేసి ఈ మెట్టప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని, నారంపేట వద్ద ఏర్పాటు కావాల్సిన సెంచరీ ఫ్యాక్టరిని కడపకు తరలించిన సమయంలో పోరాటం, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు నియోజకవర్గంలో 3నెలలపాటు శ్రీధర్ ఊరూవాడా పవనన్నప్రజాబాట కార్యక్రమం నిర్వహించి అన్ని ప్రాంతాల్లో సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులకు సమర్పించి ప్రజాదరణ పొందడంతోపాటు తమ పార్టీ అధినేత, నేటి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, జనసేననేత కొణిదెల ప్రశంశలు కూడా పొందారని, అలాంటి నేత తమ బలిజసేవాఫౌండేషన్ నాయకుడుగా కొనసాగుతుండడం హర్షదాయకమని, ఆయనకు డాక్టర్ రవి, నారదాసు రవి, కమతం సుబ్బారావులు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బలిజసేవాఫౌండేషన్ నాయకుడు తోట భాస్కర్, జనసేన నాయకులు దుగ్గిశెట్టి సుజయ్, బండి అనిల్‌రాయల్, మామిళ్ళ ఆనందరావు, నారదాసు దినేష్, పలువురు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన 9,10వతరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయిని, మండల విద్యాశాఖాధికారిణి సి.హెచ్.అనంతలక్ష్మి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని అనంతలక్ష్మి ప్రారంభించగా ఒకేషనల్‌ట్రైనర్ గోళ్లపాటి ఎజ్రా విద్యార్థులను బ్యూటిపార్లల్‌కు తీసుకెళ్ళి అక్కడ ట్రేడింగ్, మేకప్ గురించి వివరించా ప్రయోగాత్మకంగా చేయించి వారిసందేహాలను నివృత్తి చేశారు. ఒకేషనల్ కోర్సుల వలన విద్యార్థులకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అనంతలక్ష్మి, ఎజ్రాలతోపాటు ఆంగ్ల ఉపాధ్యాయిని షబీనా, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలురోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి : సీపీఎం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు గుంటలమయమై అత్యంత అధ్వాన్నంగా ఉంటూ ప్రజలు ఇబ్బందిపడుతున్నారని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు కోరారు. ఈమేరకు ఆయన స్తానిక ఆవాజ్ కమిటీ నాయకులతో కలిసి గురువారం స్థానిక మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్‌కు ఒక వినతిపత్రం అందజేశారు. స్థానిక టెంకాయతోపులోని పాతపోస్టాఫీస్ నుండి మదీనా మశీదువరకు, పాతప్రగతిస్కూల్ నుండి గాయత్రి స్కూల్ మీదుగా మెప్మా సచివాలయం వరకు, అలఘునాధస్వామి దేవాలయం వెనుకనుండి పొట్టు సర్దార్ ఇంటివరకు, సత్రం సెంటర్ నుండి అలఘునాధస్వామి గుడివరకు రోడ్లకు గుంటలు పడి ప్రజలు అవస్థలు పడుతున్నారని, వాహనకారులు ఇబ్బందిపడుతున్నారని, ద్విచక్రవాహనకారుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని వారు కమీషనర్‌కు వివరించారు. ఈరోడ్లను వారు పరిశీలించిన అనంతరం కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. వెంటనే మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలని వారు కమీషనర్‌ను కోరారు. ఈకార్యక్రమంలో తూర్పువీధి సిపిఎం కార్యదర్శి పి.యస్థానిబాషా, 7వవార్డు ఆవాజ్ కార్యదర్శి పి.సల్మాన్, కమిటీ సభ్యులు ఎస్‌డి సలామ్, షేక్ ఖాజారహమతుల్లా, షేక్ ఖాదర్‌బాషా, షేక్ లాసాని, 18వవార్డు కార్యదర్శి పి.మస్తాన్, కమిటీ సభ్యులు ఆషికీన్, తూర్పువీధి నాయకుడు షేక్ హయత్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని పాత ఊరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాల కు చెందిన ఎన్సిసి విద్యార్థులకు ఎన్సిసి ఏ సర్టిఫికెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత ఎన్సిసి అధికారి షేక్. మస్తాన్ వల్లి, హవాల్దార్ లక్ష్మణ్ సింగ్ గురువారం అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుని సుజాత మాట్లాడుతూ.. జనవరిలో పాఠశాలకు చెందిన ఎన్సిసి క్యాండిడేట్లు 33మంది ఎన్సిసి ఏ సర్టిఫికెట్ పరీక్షలకు హాజరుకాగా వారిలో 33మంది 'ఏ' గ్రేడ్‌లో ఉత్తీర్ణ సాధించారని తెలిపారు. ఎన్సిసి అధికారి మస్తాన్ వల్లి మాట్లాడుతూ.. ఎన్సిసి సర్టిఫికెట్ పొందిన వారికి ట్రిపుల్ ఐటి కళాశాలలో సీట్లు సంపాదించడానికి మరి ఇతర ప్రభుత్వ కళాశాలలోనూ క్రీడల్లోనూ ఉద్యోగాల్లోనూ ఈ సర్టిఫికెట్ వలన ఎంతో ప్రయోజనం ఉంటుందని ఈ సర్టిఫికెట్ను ప్రతి ఒక్కరు ఉపయోగ పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్కును అందుబాటులోకి తీసుకురావాలి : కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ స్థానిక తడికల బజార్ సెంటర్, అన్నా కాంటీన్ ప్రక్కన బాల భవన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న పార్కు పనులను గురువారం పర్యవేక్షించారు. చిన్నారులకు అవసరమైన క్రీడా వస్తువులు, ఆట పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాలను పార్కులో కల్పించి వేగవంతంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమీషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్‌కుమార్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏపీ జెన్కో థర్మల్ కేంద్రంలో ఉద్రిక్తత

- సమస్యల పరిష్కారం కోసం నిర్వాసితులు ఆందోళన
- భద్రత దళాలు, నిర్వాసితుల మధ్య తోపులాట
- సమస్యలపై చర్చించిన ప్రాజెక్ట్ అధికారులు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం నందు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. నేలటూరు గ్రామ నిర్వాసితులు తమ సమస్యల సాధనకై థర్మల్ కేంద్రానికి గురువారం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో వందలాది మంది గ్రామస్తులు ప్రాజెక్టు లోకి వెళ్లేందుకు మెయిన్ గేటు వద్దకు చేరుకోగా భద్రతా దళాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో గ్రామస్తులు, అధికారులకు మధ్య తీవ్ర వివాదం జరిగింది. గ్రామస్తులతో దళాలు భద్రతా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రాజెక్టులోకి వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని సిబ్బంది చెప్పడంతో తీవ్రస్థాయిలో వాదోపవాదాలు జరిగినాయి. దీంతో నిర్వాసితులు అతి కష్టం మీద ప్రాజెక్టులోకి జొరబడ్డారు. చీఫ్ ఇంజనీర్ పరిపాలన భవనం సముదాయంకు వెళ్లేందుకు నిర్వాసితులు ప్రయత్నం చేయగా అక్కడ కూడా అడుగడుగునా సిబ్బంది అడ్డుతగలగా తోపులాట జరిగింది. ఈ తోపులాటలో మెయిన్ గేటు అద్దాలు పగిలిపోయినాయి. తదుపరి లోపలికి వెళ్ళిన నిర్వాసితులు చీఫ్ ఇంజనీరు కార్యాలయం వెలుపల కూర్చొని నిరసన వ్యక్తం చేసి న్యాయం జరగాలంటూ డిమాండ్ చేశారు. నిర్వాసితులు అంటే లెక్కలేనితనంగా ఉన్నారా అంటూ గ్రామస్తులు మండిపడ్డారు. గ్రామస్తు తరపున అధికార పార్టీ నాయకులు సురేష్ రెడ్డి, మల్లికార్జున యాదవ్ సంయుక్తంగా చీఫ్ ఇంజనీర్ ను నిలదీశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీరు నిర్వాసితులతో సమావేశం జరిపారు. కాలుష్యం మాకు ఉద్యోగాలు పులివెందుల వారికి ఇస్తారా, నత్త నడకన నడుస్తున్న పక్కా గృహాలు నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారు. ప్రాజెక్ట్ అధికారుల గుప్పిట్లో ఓ అండ్ ఎం కాంట్రాక్టర్లు, స్థానికేతర బినామీ వ్యక్తుల పేర్లతో ప్రాజెక్టు అధికారులు కొంతమంది మాత్రమే యాష్ ట్రేడింగ్ చేయడం, ఇతర యూనిట్లో వద్దు ఇక్కడ ముద్దు, కాంట్రాక్ట్ పనుల్లో అన్యాయం, చాలా కాలంగా సెక్యూరిటీ సిబ్బంది ప్రాజెక్ట్ కే పరిమితం కావడం బదిలీలు లేకపోవడం, దేవర దిబ్బ గిరిజన కుటుంబాలకు ఎలాంటి ప్యాకేజీ చెల్లించకపోవడం, తదితర అంశాలను వినతిపత్రం రూపంలో చీఫ్ ఇంజనీర్‌కు నిర్వాసితులు అందజేయగా ఈ అంశాల పైన చర్చించారు. న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టులో ఉద్దేశపూర్వకంగా ఎలాంటి వివాదం జరగలేదని వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాల నందు గత సంవత్సరం జరిగిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు ముక్కు ప్రమీల,వారి భర్త కే.శే.శ్రీనివాసులు జ్ఞాపకార్థం ఏడు వేలు, ఐదు వేలు, మూడు వేలు వంతున నగదు ప్రోత్సాహక బహుమతులను గురువారం పంపిణీ చేశారు. ఇదే కార్యక్రమంలో కీ.శే కంచి ఉపేంద్రనాథ్ జ్ఞాపకార్థం వారి సోదరి కంచి అరుణ గత సంవత్సరం ఆరు నుంచి పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు వంతన నగదు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు, పోటీ తత్వాన్ని పెంచేందుకు దాతలు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ, ఉపాధ్యాయులు వెంకట రమణయ్య, పెంచలరావు, మల్లికార్జున స్వామి, బాలాజీ, తిరుపాలు, రహీమ, రాజేంద్రకుమార్, శ్రీనివాసులు, సునీత, గ్రామస్తులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌సమస్యలు తెలుసుకోవాలి

- రాత్రివేళల్లో పర్యటించాలి
- పరిష్కారానికి సత్వరచర్యలు చేపట్టాలి
- విద్యుత్‌శాఖ సూపరిన్టెంట్ ఇంజనీర్ విజయన్





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యుత్ సమస్యలను అధికారులు, సిబ్బంది తెలుసుకోవాలని, అవసరమైతే రాత్రివేళల్లో పర్యటించి పరిశీలించాలని, సమస్యలపరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ సూపరిన్టెంట్ ఇంజనీర్ వి.విజయన్ ఆదేశించారు. గురువారం ఆత్మకూరులో ఆయన డివిజన్‌స్థాయి విద్యుత్ అధికారులు, ఇంజనీర్లు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విజయన్ ప్రసంగిస్తూ అధికారులు, సిబ్బంది ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగించాలని, వారితో మమేకమై విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లా స్థాయిలో విద్యుత్‌పరంగా మెరుగైన సేవలందిస్తున్న అధికారులు, సిబ్బందిని తాను అభినందిస్తున్నానన్నారు. మనం వినియోగారులతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ మెరుగైన సేవలందించి వారి మన్ననలు పొందాలన్నారు. అందుకు ఉదాహరణగా జిల్లా కార్యాలయంలో పనితీరును ఆయన వివరించారు. వారంలో ఒక్కరోజు రాత్రి పూట గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులనడిగి, నేరుగా సమస్యలు తెలుసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు సక్రమంగా సేవలందించి వారి సమస్యలను పరిష్కరిస్తుంటే ఎంతో సంతృప్తి కలుగుతుందని, ప్రజాదరణ ఉంటుందని విజయన్ పేర్కొన్నారు. వినియోగదారుల అవసరాలకనుగుణంగా అందరూ విధులు నిర్వహించాలని, విధుల నిర్వహణలో అంకితభావం, చిత్తశుద్ధి కలిగి ఉండాలని కూడా ఆయన పేర్కొన్నారు. డివిజన్‌వారీగా ఆయన విద్యుత్ సరఫరా, సమస్యలు తదితరాల గురించి ఆయన స్థానిక అధికారులతో సమీక్షించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా డివిజన్‌లో మెరుగైన, నాణ్యమైన ఉత్తమ సేవలందించిన సిబ్బందిని ఆయన అభినందించి శాలువాలతో సన్మానించారు. వారి వృత్తికి అవసరమైన పనిముట్లను కూడా పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఆత్మకూరు విద్యుత్ శాఖ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భానునాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్నస్వామినాయక్, కలిగిరి ఏడిఇ కృష్ణమోహన్, కార్యాలయ ఏవో సుబ్బారావు, ఆత్మకూరు పట్టణ ఏఈ షేక్ జమీలా, డివిజన్‌లోని అందరు ఏఇలు, లైన్‌మెన్లు,హెల్పర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణలు పరిశీలించిన కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక ఫతే ఖాన్ పేట రామాలయం ప్రాంతంలో రోడ్డు ఆక్రమణపై వచ్చిన ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు గురువారం పర్యటించారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సమస్యను క్షుణ్ణంగా విచారించి తగిన చర్యలను తీసుకొని శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డు మార్జిన్ వ్యాపారస్తుల జిల్లా ప్రథమ మహాసభ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రోడ్డు మార్జిన్ వ్యాపారస్తుల జిల్లా ప్రథమ మహాసభ 14వ తేదీ ఆది వారం ఉదయం 10 గంటలకు డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్ బాలాజీ నగర్ నందు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని రూరల్ నియోజకవర్గ ప్రాంతంలోని అయ్యప్ప గుడి,వేదయపాలెం, కొండాయపాలెం గేట్, ఆర్టీసీ, డైకాస్ రోడ్, శివాజీ నగర్ ప్రాంతాలలోని రోడ్డు మార్జిన్‌లో వ్యాపారాలు చేస్తున్న మత్స్య కారులను పండ్ల బండ్ల వారిని బిర్యానీ బండి వారినే పూల వ్యాపార స్తులను కూరగాయల షాపు, టిఫిన్స్ షాపు అనేక రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. మహాసభల జయప్రదానికి కృషి చేయాలని ఎక్కువ మంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం.సుధాకర్ సిఐటియు రూరల్ ఆఫీస్ సిబ్బంది పి.నరసింహారెడ్డి,షేక్ ఖలీల్, డి.లవన్ కుమార్, నాయకులు ఖాజావలి పొట్టమ్మ, నజీర్, శాన్వాజ్, సిద్దయ్య, ఇగ్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ హిమాన్షు శుక్లాను నియ మించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ నూతనంగా ఉత్తర్వు లు జారీ చేసారు. ఇప్పటివరకు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ఆనంద్‌ను అనంతపురం కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. 14 నెలలు ఆనంద్ జిల్లాలో కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో ఆనంద్ మంచి పేరు సంపాదించుకున్నారు. నూతనంగా వస్తున్న హిమాన్షు శుక్ల ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్‌గా ప్రస్తుతం పని చేస్తున్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురు వారం డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లాకు వినతిపత్రం అందించి విన్న వించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ.. ఇంటిం టికి తిరిగి నిర్వహించే సర్వేలు, ఇతర పనుల నుండి తమకు విముక్తి కల్పించాలన్నారు. సచివాలయ ఉద్యోగులను మాతృ శాఖలకు అప్పగించా లన్నారు. సమయపాలన లేని, ఒత్తిడితో కూడిన విధుల నుండి విముక్తి కల్పించాలన్నారు. ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్‌లు మంజూరు చేయాలని, ఆరు సంవత్సరాలు ఒకే క్యాడర్లో పనిచేసిన వారికి ప్రత్యేక ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, సచివాలయ ఉద్యోగులకు ప్రస్తుతం అమలు అవుతున్న రికార్డు అసిస్టెంట్ క్యాడర్ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌గా మార్పు చేయాలన్నారు. తమ సమస్యలను 15 రోజులకు పరిష్కరించకపోతే దశల వారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బకాయి దారులకు నోటీసులు ఇవ్వండి : ఎస్ఈ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు ఇంజనీరింగ్ విభాగంతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. తాగునీటి పన్ను కమర్షియల్, నాన్ కమర్షియల్ పన్ను వసూళ్లపై నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని సిబ్బందిని ఆదేశించారు. బకాయిలు ఉన్న వినియోగదారులకు డిమాండ్ నోటీసులు జారీ చేయవలసినదిగా అమే నిటీస్ కార్యదర్శులకు సూచించారు. ఇప్పటివరకు కుళాయి పన్నులు బకాయిలు ఉన్న 167 మందికి కోర్టు ద్వారా నోటీసులు జారీ చేసి ఉన్నామని, నోటీసులు అందుకున్న పిదప అందులో 30 మంది కార్యాలయానికి 18 లక్షలు రూపాయలు చెల్లించారని తెలిపారు. ఈనెల 13వ తారీకు శనివారం కోర్టు ఆవరణలో జరగనున్న నేషనల్ లోక్ అదాలత్‌కు నోటీసులు



అందుకున్న బకాయిదారులు (చెల్లించిన వారు మినహా) హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అమెనిటీస్ కార్యదర్శులకు సూచించారు. హౌసింగ్‌కు సంబంధించి ఇప్పటివరకు జరిగిన జరిగిన పురోగతిపై హౌసింగ్, నగరపాలక సంస్థ డి.ఈలు ఏఈలతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా స్టేజ్ కన్వర్షన్లు, ఆర్ఎల్‌టుఆర్‌సి, ఆర్‌సిటు కంప్లీషను, టైప్ వన్ కన్స్ట్రక్షన్ లబ్ధిదారులు సొంతంగా ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని ఎస్.ఈ సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శేషగిరిరావు, రహంతూ జానీ, అనిల్ కుమార్, హౌసింగ్ డీఈఈలు, ఏఈలు, వార్డు సచివాలయ కార్యదర్శులు ఫిట్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


# గూడూ బూడిదయ్యింది కన్నీరు మిగిలింది



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పగలంతా కష్టపడి రాత్రి సమయానికి గూడు చేరుకొని సంతోషంగా భార్యాపిల్లలతో ఉండే సగటు జీవికి అనుకోని

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

సంఘటన ప్రమాద రూపంలో ఎదురైతే ఆ పేద గుండె తట్టుకోలేక విలవిలలాడిపోతుంది అదే సంఘటన వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ గ్రామంలో చోటుచేసుకుంది గ్రామానికి చెందిన తలపల. ప్రసాద్‌కి సంభంధించిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు, పూరిగుడెసె కు మంటలు వ్యాపించడంతో ఇంట్లో ఉండే వస్తువులు, కొంత నగదు కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు, అప్పటికే పూర్తిగా కాలిపోయి ఆసరా లేకుండా, నిలువ నీడ లేదంటూ వారు కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రభుత్వం ఆదుకోవాలని చేతులు జోడించి వేడుకుంటున్నారు.

## జిల్లా నూతన కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా

14 నెలలు పనిచేసిన ఆనంద్ అనంతపురం కలెక్టర్‌గా బదిలీ



# అవస్థల్లో ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయం







**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు తహశిల్దారు కార్యాలయ భవనం, ఆవరణ అవస్థల్లో ఉంది. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి కార్యాలయ ఆవరణలోని ఒక పెద్దచెట్టు నేలకూలింది. ఆవరణంతా జలమయమై మోకాటిలోతు నీరు నిల్వ చేరాయి. అసలై శిథిలమైన భవనంలో ఆత్మకూరు తహశిల్దారు కార్యాలయం కొనసాగుతుండగా వర్షాలు ఆరంభం కావడంతో అటు అధికారులు, సిబ్బంది, ఇటు ప్రజలు ఆందోళనకు గురవుతున్న విషయం పాఠకులకు విధితమే. కాగా ఈవర్షాలకు ఆవరణలో గతంలో కొన్ని చెట్లు నేలకూలగా తాజాగా ఒక పెద్ద వేపచెట్టు నేలకూలింది. రాత్రివేళ కావడంతో జనాలు ఎవ్వరూ లేనందున పెనుప్రమాదం తప్పింది. ఇదే ఆవరణలో ఆర్డీవో కార్యాలయం, సబ్‌ట్రెజరీకార్యాలయం, బ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్‌జైలు ఉన్నాయి. నిత్యం జనాలు తాకిడి ఈ ఆవరణలో అధికంగా ఉంటుంది. వర్షాలకు చెట్లు పగటిసమయంలో కూలితే ఇబ్బందికరంగా ఉండగలదు. ఆవరణలో మట్టితోలి చదునుచేసి లెవల్‌పెంచితే చెట్లు కూలీ పరిస్థితి తగ్గుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అసలే అత్యంత ప్రాధాన్యత కలిగిన మండల రెవిన్యూకార్యాలయ భవనం దశాబ్ధం దాటినా నిర్మాణం పూర్తికాకుండా దర్శనమిస్తుండడం గమనార్హం. ఒకటికాదు, రెండు

▶ వర్షానికి నేలకూలిన వృక్షం ▶ ఆవరణ జలమయం

కాదు ఏకంగా 13సంవత్సరాల క్రితం శంఖుస్థాపన గావించబడి పనులు ప్రారంభమై శ్లాబ్‌లెవల్‌కు చేరగా ఈనాటికీ పూర్తికాకుండా అదేపరిస్థితి కొనసాగుతోంది. ప్రస్థుతం తహశిల్దారు కార్యాలయం కొనసాగుతున్న బ్రిటిష్ కాలంనాటి భవనం శిధిలావస్థకు చేరుకోగా వర్షాలకు ఉరుస్తుండడంతో అధికారులు, సిబ్బంది ఇబ్బందిపడుతుండడంతోపాటు రికార్డులు తడిచిపోతాయనే ఆందోళనతో కొనసాగుతున్నారు. భవన పైకప్పుకు తార్పాలిన్ పట్టలు కప్పుకొని కాలం వెళ్ళబుచ్చుతున్న విషయం పాఠకులకు విధితమే. 2012లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు ఆత్మకూరు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ దాదాపు 2500కోట్ల రూపాయల నిధులు సాధించి అనేక రోడ్లు, భవనాలు, సంస్థలు, వంతెనలు తదితరాలను సాధించారు. అందులోభాగంగా ఆత్మకూరు మండల రెవిన్యూ కార్యాలయ ఆవరణలో తహశిల్దారు కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, సబ్‌ట్రెజరీ భవనాల నిర్మాణాలకు 3కోట్ల రూపాయలను ఆనం రామనారాయణరెడ్డి మంజూరు చేయించి అప్పటి రెవిన్యూమంత్రి ఎన్.రఘువీరారెడ్డిని రప్పించి శంఖుస్థాపనలు గావించారు. కాగా ట్రెజరీ కార్యాలయం తమ శాఖనిధులు సాధించుకొని భవనం నిర్మించుకొని శిధిలమైన భవనం నుండి నూతన భవనంలోకి మారారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయ భవనం నిర్మాణం నిలిచిపోయిఉండగా రెండేళ్ళ క్రితం అప్పటి కలెక్టర్ చొరవతీసుకొని పనులు పూర్తిచేయించి ప్రారంభోత్సవం గావించి ఆర్డీవో కార్యాలయాన్ని నూతన భవనంలోకి తరలించారు. ఇక తహశిల్దారు కార్యాలయ భవనం మాత్రం అలాగే శ్లాబ్‌లెవల్‌లో దర్శనమిస్తోంది. అయితే ఈ ఈదపా మళ్ళీ ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఆనం రామనారాయణరెడ్డి విజయం సాధించడం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా కొనసాగుతుండడం జరగ్గా ఆయన ఈ భవనాన్ని పరిశీలించి తాను ఆనాడు మంజూరు చేయించి ఇంకా పూర్తికాకపోవడం బాధాకరమని పేర్కొంటూ పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కానీ ఇంకా సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడం లేదు. వర్షాకాలంలో అధికారులు, సిబ్బంది తీవ్రంగా ఇబ్బందిపడుతూ ఆందోళన చెందుతున్న పరిస్థితిని గమనించి ఇప్పటికైనా ఈ భవనం నిర్మాణం పూర్తిచేయాలని సర్వత్రా కోరుతున్నారు.